సూర్య
17వ
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,3 మార్చి 2024



# వనితమ్మా - మీ వెంటే మేమంతా !

**- మంత్రి తానేటిని కలిసిన శ్రీకృష్ణ యాదవ సంఘం నాయకులు**

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని వివిధ గ్రామాల శ్రీకృష్ణ యాదవ సంఘం నాయకులు, పెద్ద ఎత్తున యువత 10 ల సంఖ్యలో కార్లలో ర్యాలీగా బయలుదేరి శుక్రవారం రాత్రి యర్నగూడెం క్యాంప్ ఆఫీసులో రాష్ట్ర హెూం,విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనితను మర్యాదపూర్వకంగా కలిశారు. గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యేగా వనితమ్మను భారీ మెజార్టీతో గెలిపించడానికి తామంతా సిద్ధమని హెూం మంత్రికి వివరించారు.

వనితమ్మ వెంటే తామంతా నడుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సభ్యులంతా కలిసి మంత్రిని సన్మానించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్నపరిస్థితులు,పలుఅంశాలను హెూంమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వాటిని సత్వరమే చక్కదిద్దే దిశగా హెూంమంత్రి పలు పరిష్కార మార్గాలను సూచించారు. నియోజవర్గంలోని ప్రతినాయకునికి కార్యకర్తలు ప్రజలందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం యాదవ సంఘ నాయకులంతా



రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భారీ విజయానికి అంతా ఐక్యతగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండల స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 83 శాతం ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

**-జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ 83 శాతం పంపిణీ పూర్తిచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి శనివారం పలు అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. స్థానిక ఏలూరు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాకు 5,05,458 ఆరోగ్యశ్రీ కార్డులు రావడం జరిగింది. ఈ కేవైసీ ద్వారా 4,19,964 కార్డులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్స్ ప్రక్రియ 90శాతం జరిగిందని,మరో 6,984 మాత్రమే పెండింగ్ ఉందని వివరిస్తూ,ఇందుకు ఆదివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ హబిబ్ బాషా,జిల్లా పంచాయతీ అధికారి టి.శ్రీనివాస విశ్వనాథ్, డిఎంహెచ్ఓ ఏస్.శర్మిష్ట,ఆరోగ్య శ్రీజిల్లాకోఆర్డినేటర్ డా.రాజీవ్, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాళీపట్నం భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

**ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్**

**మొగల్తూరు,మేజర్‌న్యూస్ :** కాళీపట్నం భూ సమస్యలకు సత్వర పరిష్కారం ఇది నిరంతరం ప్రక్రియ అని రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మొగల్తూరు మండలం కాళీపట్నం జమిందారి భూములు శాశ్వత భూ హక్కులు పంపిణీ కార్యక్రమం కు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ ముఖ్య అతిథులుగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా కాళీపట్నం పడమర సచివాలయం వద్ద జరిగిన సభలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూకాళీపట్నం జమిందారీ భూముల సమస్య తమ ప్రభుత్వం హయాంలో పరిష్కారం చూపడంజరిగిందన్నారు.

1945 ముందు ఉన్న భూ హక్కు దారులకు రైతు వారి హక్కులు పంపిణీకి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. సుమారుగా 70 సంవత్సరాలుగా ఉన్న సమస్య సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఈ కార్యక్రమం చేపట్టటం జరిగిందన్నారు. నరసాపురం నియోజకవర్గంలో సుమారు



20,వేల ఎకరాలు కంపెనీభూములు, జమీందారీ భూములు, అసైన్డ్‌భూములకు శాశ్వత భూహక్కు కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. నరసాపురంనియోజకవర్గంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పరిష్కారం చూపడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ మాట్లాడుతూ నేను నరసాపురం సబ్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నప్పుడుఎన్నోభూ సమస్యలను చూసానని ఆయన అన్నారు.

ఇప్పుడు ఒక పద్ధతి ప్రకారం ఖచ్చితమైన ఆధారాలతో నిజమైన లబ్ధిదారునికి సంపూర్ణ న్యాయం జరిగే విధంగా భూ సమస్యలను పరిష్కరించడానికిరీసర్వే, సమీత్వ పథకాలు దోహదపడుతున్నాయని ఆయన అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు 10,మంది రైతులకు రైతు వారిపట్టాలను పంపిణీ చేశారు. ముందుగా మండలంలోని కొత్తకాళీపట్నంతూర్పు కాళీపట్నం పడమర గ్రామాలలో రూ:1.26 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవములను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు చేశారు. అనంతరం కాళీపట్నం తూర్పుకాళీపట్నంపడమర గ్రామాల కు సంబంధించిన అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు దస్తావేజులను ఆయనపంపిణీచేశారు.

ఈ కార్యక్ర మంలో,నర్సాపురం ఆర్డీవోఏం అచ్యుత అంబరిష్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు,ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జడ్పీటీసీలు తిరుమని బాపూజీ, బొక్క రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు,అందేభుజంగరావు,దొంగ నాగముని, కవూరు సావిత్రిఆదినారాయణ, కవూరు సుబ్రహ్మణ్యం, జక్కం శెట్టి ఏడుకొండలు ,కవూరు పెద్దిరాజు, శివాజీ రాజు ,కవూరు సీతామాలక్ష్మి, తోటకూరి శివాజీరాజు,మోటుపల్లిరాం భాస్కర రావు, తణుకులవెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల కీలక భూమిక

**- శిక్షణా కార్యక్రమంలో జెసి బి.లావణ్యవేణి**




**ఏలూరు,మేజర్‌న్యూస్:**రానున్నఎన్నికల నేపధ్యంలో నియమింపబడిన సెక్టార్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని వ్యక్తిగతంగా సందర్శించి వసతులను, ప్రతికూల,అనుకూలతలను పరిశీలించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన సెక్టార్ ఆఫీసర్లు,సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు శిక్షణా కార్యక్రమంలో జెసి బి.లావణ్యవేణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్‌బి.లావణ్యవేణి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులది భూమికఎంతోబాధ్యతాయుతతో కూడినదన్నారు. తమ పరిధిలో సోషల్,కమ్యూనిటీ,పొలిటికల్,లాఅండ్ఆర్డర్ పరిస్థితులు ఎలాగున్నాయో పరిశీలించాలన్నారు. ప్రతి ఎన్నికలను కొత్తగానే చూడాలని ఏదశలోను ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వకూడదని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికలనోటిఫికేషన్ విడుదలైన నాటినుంచి ఈవిఎంలను స్ట్రాంగ్‌రూమ్‌లకుచేర్చే వరకుసెక్టార్అధికారులు పూర్తిబాధ్యత వహించాల్సి వుంటుందన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పమణి మాట్లాడుతూ ఎన్నికల్లో సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీస్‌ఆఫీసర్ల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్నారు. పోలవరం రిటర్నింగ్ అధికారి,ఐటిడిఏ పివో ఎం,సూర్యతేజ,మాస్టర్ ట్రైనీ చక్రపాణి, ఆర్డీఓలు,ఎన్ఎస్‌కె ఖాజావలి, వై.భవానిశంకరీ, కె.అద్దయ్య,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు యం.ముక్కంటి ,కె.భాస్కర్ కలెక్టరేట్ పరిపాలనాధికారి కె.కాశీ విశ్వేశ్వరరావు ,సెక్టార్అధికారులు, ఎక్టార్‌పోలీస్అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు నిష్పాక్షికంగా నిర్వహించాలి

**భీమవరం,మేజర్‌న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాలపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జిల్లా ఎస్పీ అజిత, జిల్లాలో ఉన్న డిఎస్పీలు,సిఐలు ,ఎస్ఐలు ఎలక్షన్‌లో విధి నిర్వహణ చేసే సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలలో విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది పక్షపాతం లేకుండా ఎలక్షన్ నియమనిబంధనలను అనుసరించి ఉద్యోగ నిర్వహణ చేయాలని ఉద్యోగ నిర్వహణలో అలసత్వం పనికిరాదని మోడల్ కండక్టర్ రూల్స్‌ను అతిక్రమించరాదని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజలను ప్రలోభాలకు గురి చేసేటటువంటి వస్తువులను స్వాధీనం చేసుకోవాలని,ఎన్నికలనిర్వహణ కొరకు వినియోగించే ఆర్థిక అంశాలను రికార్డు చేయాలని,వీడియో గ్రాఫర్లకు సర్విలియన్ను చేయాలని అన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రజలకు సంక్రమించిన ఓటు హక్కును నిర్భయముగా నిష్పక్షపాతముగా భయపక్షపాతాలు లేకుండా ప్రలో



భాలకు గురికాకుండా ప్రజలువారి ఓటు హక్కు వినియోగించుకునే లాగా సిబ్బంది విధి నిర్వహణ చేయాలని అధికారులు సిబ్బందికి జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పి తగిన సూచనలు సలహాలు,ఆదేశాలు ఇచ్చారు.

# కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత

**- పోలీసులకు - సర్పంచ్ లకు వాగ్వివాదం**
**- బారికేడ్లు తొలగించి లోపలికి వెళ్లిన నాయకులు**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** గ్రామ పంచాయతీలకు సంబంధించి తాము ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సర్పంచులు శనివారం ఏలూరుజిల్లాకలెక్టరేట్ వద్దధర్నా నిర్వహిం చారు. కేంద్రం ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులను వెంటనే పంచా యతీలకు ఇవ్వాలని,సచివాలయాలను,వాలంటీర్లను పంచాయతీల పరిధిలోకి తేవాలని, ఉపాధి హామీనిధులనునేరుగా పంచాయతీలకు విడుదలచేయాలని నినాదాలుచేశారు.

ఈ సందర్భంగా సర్పంచులు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తామని కోరగా పోలీసులు లోపలికి అనుమతించలేదు .కేవలం ఇద్దరికి మాత్రమే అనుమతుందని చెప్పడంతో సర్పంచులు ఆగ్రహంతో బారికేడ్లు తొలగించడానికి ప్రయత్నిం చగా కొద్దిసేపు పెనుగులాట జరిగింది. అనంతరం సర్పంచులు ఒక్కసారిగా బారికేడ్స్ తొలగించి కలెక్టర్ కార్యాలయం వైపుకు దూసుకు వెళుతుండగా పోలీసులు స్పందించి కలెక్టరేట్ గేట్‌కు తాళం వేయడంతో సర్పంచ్‌లు ఆగ్రహించారు. అనంతరం కలెక్టరేట్ కేట్ వద్ద బయట నుంచి నినాదాలు చేశారు. ఈసందర్భంగాపంచాయతీరాజ్ ఛాంబర్‌రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ,మేము శాంతి యుతంగా మా సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తామంటే పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేమన్నా టెర్రరిస్టులమా, లేదంటే పాకిస్తాన్‌నుంచి వచ్చామా అని ప్రశ్నించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్రప్రధానకార్యదర్శిబిర్రు ప్రతాపరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై వినోద్ రాజు, చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ్,సర్పంచులసంఘం గౌరవ సలహాదారులు పిల్లి సత్తిరాజు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పాలడుగు లక్ష్మణరావు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు కడలి గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

# జనన మరణాలు అనేవి అందరికి ఒకటే

**ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జయ మంగళ**





**కైకలూరు,మేజర్‌న్యూస్:** జనన మరణాలు అనేవి అందరి విషయంలో ఒకటేనని, అపర కోటీశ్వరునికి, కటిక పేదవానికి ఒకే రకమైన లాంఛనాలు లభ్యమయ్యే విధంగా కైకలూరులో స్వర్ణ సుందరంగా, అధునాతనసౌకర్యాలతో రుద్రభూమి పేరుతో హిందూ స్మశాన వాటికను తన హయాములో పూర్తి ప్రజావిరాళాలతో నిర్మించి... ఆవిష్కరించే అవకాశం లభించడంతో తన జన్మ ధన్యం అయినట్లు భావిస్తున్నానని.. ఇది కేవలం సంకల్ప బలం అని.. దాతృత్వంతో ముందుకు వచ్చిన ప్రతిఒక్కరికిప్రత్యేక ధన్యవాదములని.. నిర్మాణ కమిటీకి అభినందనలని.. శాసనసభ్యులు దూలం పేర్కొన్నారు.కైకలూరులో నూతనంగా రూ.3.2 కోట్ల ప్రజా విరాళాలతో నిర్మితమైన రుద్రభూమి హిందూ స్మశాన వాటిక ను శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకట రమణ.. ఇతర ప్రజా ప్రతినిధులు..నిర్మాణకమిటీసభ్యులతోకలిసిఎమ్మెల్యే ఆవిష్కరించా రు. అనంతరం జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ మాట్లాడుతూ పని చేసే మనసు కొందరికే ఉంటుందని..చెయ్యాలని అనుకున్నా అందరూ చేయలేరని.. అన్న డిఎన్ఆర్ తలపెట్టిన ఏపనిఆగడం ఇప్పటివరకు తాను చూడలేదని..ఒక వ్యక్తి యొక్క పనితనం..నిబద్ధత..వారు చేసే పనుల్లో తేటతెల్లం అవుతుందని అన్నారు. కైకలూరు వైఎస్ఆర్ గ్రీన్ విలేజ్ గానీ, కొల్లేటి వారధి గానీ, అనివేటి మహా మండపం,పాతాళ భోగేశ్వరుని రహదారి గానీ, ప్రాకార మండపం కానీ, కలిదిండి పాలిటెక్నిక్ ,ఇతర ముఖ్య రహదారులు ఈ రోజు ఇంతటి రుద్రభూమి గానీ కేవలం ఎమ్మెల్యే వల్లే సాధ్యం అయ్యాయని.. పనిచేసే వ్యక్తిగా ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకున్న ఎమ్మెల్యే నాగేశ్వరావుతో కలిసిపనిచేయడంఅదృష్టంగా భావిస్తున్నానని.. తనను ఒక తమ్మునిగా ఆదరించి అవకాశం ఇచ్చి అక్కున చేర్చుకున్న అన్నఋణం తీర్చుకునే తరుణం వస్తుందని.. వందశాతం ఆ పనిపై ఉంటానని ఎమ్మెల్సీ అన్నారు.ఎంపిపి అడవి వెంకట కృష్ణ మోహన్, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి మాట్లాడిన అనంతరం దాతలను.. నిర్మాణ కమిటీ సభ్యులను ఎమ్మెల్యేకు దుశ్శాలువలతో.. పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రుద్రభూమికి ముందుకు వచ్చిన పెద్దలు జంపన రామలింగ రాజుకి ప్రత్యేక ధన్యవాదములని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కురెళ్ల బేబీ,జంపనరామలింగరాజు,సయ్యపురాజుగుర్రాజు,ఎమ్మెల్యేతనయులువినయ్, శ్యామ్‌లతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, దేవాలయముల చైర్మన్‌లు, ఎంపిటిసి సభ్యులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సొంత చెల్లెలి సమస్య పరిష్కారం చేయలేని సిఎం

**- టిడిపి అభ్యర్థి సొంగ రోషన్ కుమార్**



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** స్థానిక సిజిఆర్ టౌన్‌హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రోషన్కుమార్‌తదితర సీనియర్ నేతలు-జనసేననాయకులుపాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సొంత చెల్లెలుకు న్యాయం చెయ్యలేని వ్యక్తి రాష్ట్రంలోని అక్క చెల్లెమ్మలకు ఎదో చేస్తామని చెప్పటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. బాబాయిని గొడ్డలితో నరికినరికి చంపిన వారిని అరెస్టు చేయకుండా శవ రాజకీయం చేయడం సీఎం కె సాధ్యం అన్నారు. తన తండ్రి హత్యకు కారకులైన వారిని అరెస్టు చెయ్యాలని వైఎస్ సునీత కోర్టులు చుట్టూ తిరుగుతున్నారని రోషన్ కుమార్ ఆవేదనతో చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి పాఠం చెప్పాలి అంటే రానున్న ఎన్నికల్లో టిడిపి -జనసేన కూటమి అధికారంలోకి రావడానికి ప్రజలు సహకారాన్నిఅందించాలని కోరారు. మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గంటా మురళి,మండవ లక్ష్మణ రావు,పరిమి సత్తిపండు,రావూరి కృష్ణ,తూటి గుంట రాము,పెనుమర్తి రామ్, కుమార్,జనసేన మండల అధ్యక్షులు ఆకుల రాజేష్ గొల్ల మండల శ్రీనివాస్ నంబూరి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. నేడు తెదేపా,జనసేన సమావేశం. ఇదిలాఉంటె ఆదివారం టిడిపి-జనసేన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఇక్కడి రాజారాణి కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చెసినట్టునాయకులు తెలిపారు. గన్నివీరాంజనేయులు, మాగంటి బాబు,చింత మనేని ప్రభాకర్, ఘంటా మురళి కోళ్ల నాగేశ్వరరావు,జగ్గవరపు ముత్తారెడ్డితదితరులు పాల్గొననున్నట్టు జిరావూరికృష్ణ తెలిపారు.

# నాడు డాక్టర్ వైయస్, నేడు సీఎం జగన్ సహకారంతో 'గూడెం' అభివృద్ధికి చర్యలు

**ఆర్డీవో కార్యాలయం ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం' కొట్టు'**

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజన్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళల సమక్షంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలిసి మంత్రి కొట్టు సత్యనారాయణ ఆర్డీవో కార్యాలయం నూతన భవనాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. తాడేపల్లిగూడెంలో మంత్రి కొట్టు కృషితో రెవెన్యూ డివిజన్ కార్యాలయం ప్రారంభం కావడంతో ప్రజల్లో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. గతంలో ఎందరో రాజకీయ ఉద్దండులు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేగా చేశారు కానివారు ఎవరు సాధించలేనివి తాను మాత్రం నాడు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో నేడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహం, సహకారంతో ఎన్నో సాధించి తీసుకొచ్చాను అన్నారు. తాడేపల్లిగూడెంలో విమానాశ్రయం పెట్టాలనేది తన చిరకాల వాంఛ అని భవిష్యత్తులో దానిని కూడా సాధించి తీసుకువస్తానన్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించ డానికి పట్టణానికి నలువైపులా నాలుగు లైన్ల రహదారి తీసుకువచ్చానని, సెకండ్ ఫ్లైఓవర్ నిర్మించానని మంత్రి కొట్టు వివరించారు. ప్రస్తుతం వన్‌టౌన్‌లో 100 కోట్ల రూపాయల వ్యయంతో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మరో రెండు మూడు నెలల్లో పూర్తవుతాయని తెలిపారు. టూటౌన్‌లో మరో 112 కోట్లు రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మంజూరు చేయించానని త్వరలోనే ప్రారంభిస్తామని ప్రకటించారు. సుమారు 100 కోట్ల



రూపాయలతాడేపల్లిగూడెం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తెలియజేశారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు రెవెన్యూ సేవలు కోసం కలెక్టర్ కార్యాలయానికి రావలసిన అవసరం లేకుండా ఇక్కడే రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు.

తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ఐదు మండలాల ప్రజలకు రెవెన్యూ సేవలు అందించడంలో అందుబాటులో ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ఆర్డీవో కే.చెన్నయ్య అన్నారు. మంత్రి కొట్టు కృషితో ఇది సాధ్యమైందని చెప్పారు. ఇంకా ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే పసల కనక సుందర రావు, ముదునూరు సర్పంచ్, భావన ధాన్యలక్ష్మి, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ గుండుభోగుల నాగులు మాట్లాడుతూ తాడేపల్లిగూడెంకు రెవెన్యూ




డివిజన్ కార్యాలయం తో పాటు పోలీస్ సబ్ డివిజన్, వివిధ ప్రభుత్వ శాఖల డివిజన్ కార్యాలయాలు సాధించి తీసుకొచ్చిన ఘనత మంత్రి కొట్టు సత్యనారాయణ కే దక్కుతుందన్నారు. ఇంకా ఈ సభలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్, తాడేపల్లిగూడెం, పెంటపాడు, తణుకు తహసీల్దారులు మురళీకృష్ణ, బి ఎం ముక్తేశ్వరరావు, సురేష్ బాబు, ఆర్డీవో కార్యాలయం పరిపాలనా ధికారి నరసింహారావు, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రీ భాస్కరరావు, కొట్టు విశాల్, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు చెన్న జనార్ధన్ రావు, నవాబుపాలెం సొసైటీ చైర్మన్ జడ్డు హరిబాబు, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చీకటిమిల్లి మంగరాజు, తెన్నేటి జగ్జీవన్, డివిజన్ కమిటీ సభ్యులు రొక్కాల నాగ బుజ్జి, ఏఎంసి వైస్ చైర్మన్ చోడగిరి చినబాబు, ఇంకా పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
ఆదివారం
3 మార్చి 2024


# 16న జరిగే లోక్ ఆదాలత్ కేసుల పై సమీక్ష



**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఈ నెల 16న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో ఇప్పటి వరకు క్రిమినల్ కేసులు, రెవెన్యూ, మున్సిపల్ కేసులు పై రాజీకి తీసుకున్న చర్యల పై సమీక్షా సమావేశాన్ని పోలీస్, రెవెన్యూ,మున్సిపల్ అధికారులతో ఈ రోజు భీమవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) బి.అప్పల స్వామి నిర్వహించారు. ఈ సమావేశంలో దాదాపు 400 రాజీ చేయడానికి వీలున్న క్రిమినల్ కేసులను గుర్తించినట్లు,వాటిపై ప్రత్యేక శ్రద్ద తీసుకొని సంభందిత సబ్ ఇన్స్పెక్టర్‌కు తగిన సూచనలు ఇవ్వాలన్నారు. ఇప్పటికే ఇరుపక్షాల వారికి నోటీసులు ఇచ్చి కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు డి.ఎస్.పి శ్రీ వి. నారాయణ స్వామి రెడ్డి తెలిపారు. ఆకివీడు ప్లానింగ్ అధికారి రాధా కృష్ణ, భీమవరం రూరల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్,ఎ.జి.పి.యు.వర ప్రసాద్ పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం : ఎమ్మెల్యే వాసుబాబు



**నిడమర్రు,మేజర్‌న్యూస్ :** పోలియో రహిత సమాజాన్ని చేద్దామని దీనికి వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావాలని ఉంగుటూరు శాసనసభ్యులు శ్రీనివాసరావు (వాసు బాబు) అన్నారు. శనివారం గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఎమ్మెల్యేను నిడమర్రు మండలం భువనపల్లి ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమానికి ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ సి కమ్యూనిటీ హెల్త్ అధికారి జె విల్సన్ బాబు, ఆరోగ్య కార్యకర్తలు ఎం ఎస్ యోహాన్, ఏ కృష్ణ ,ఎం నల్లయ్య, ఏఎన్ఎంలు ఎస్ జయమ్మ, ఎం ప్రేమలీల, తదితరులు పాల్గొన్నారు.

# నేను భూములు దానం చేస్తే ప్రతిపక్షం లాక్కుంది

**-రాజకీయాల్లో ఉండి భార్య,పిల్లలను, వ్యాపారన్ని పట్టించుకోలేకపోయా**
**- ఇళ్ల పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** మీరే నా కుటుంబం అని, మీ చిరునవ్వే నాకు సంతృప్తిని కలిగిస్తుందని రాజకీయాల్లో ఉండి మీకోసం భార్యా పిల్లలను వ్యాపారమును పట్టించుకోలేకపోయానని శాసనసభ్యుడు ప్రభుత్వ విప్,గ్రంధి శ్రీనివాస్ అన్నారు. లూథరన్ పాఠశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటగా తాడేరు రోడ్‌లో 11 ఎకరాల భూమిని సేకరించి వందలాది ఇల్లు నిర్మించానన్నారు. తర్వాత అదే రోడ్లో 126 ఎకరాలు సేకరించడం వల్ల నేడు వేలాది టిడ్కో ఇళ్లను నిర్మించుకో గలిగామన్నారు. హెడ్ వాటర్ వర్క్స్ సమీపంలో 120 ఎకరాలు భూమిని గతంలో శాసనసభ్యునిగా ఉన్నప్పుడు సేకరించానని దానివల్ల ఆనాడు 60 ఎకరాలు భూమిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకర్ నిర్మించడంతోపాటు ఇటీవల కాలంలో మరో 60 ..70 ఎకరాల్లో పేదల కు ఇల్లు నిర్మిస్తున్నామని తెలిపారు. గొల్లవాని తిప్ప రోడ్‌లో ఏరియా హాస్పిటల్ నిర్మాణానికి నాలుగు ఎకరాల భూమిని అందించామన్నారు. అక్కడ హాస్పిటల్ నిర్మాణం అవుతుందన్నారు. తాను ప్రజల కోసం భూసేకరణ చేస్తే తనకు ముందు పని చేసిన ప్రజా ప్రతినిధి ప్రభుత్వం చేసే భూసేకరణ పేరుతో రైతుల నుండి భూములను లాక్కున్నారని ఆరోపించారు.. ఆయన చేసిన అన్యాయానికి గుర్తుగా గత ఎన్నికల్లో ఆ అభ్యర్థిని ప్రజలు ఆయనను మూడో స్థానంలో ఉంచారన్నారు.. తనకు ఏ గ్రేడ్ సర్టిఫికెట్ ఇచ్చారన్నారు. చివరకు రాజకీయాల్లో ఆరోపణలు తప్ప వ్యక్తిగతంగా తనను విమర్శించలేదని పవన్ కళ్యాణ్ చెప్పారన్నారు. ఆర్‌డిఓ శ్రీనువాసులు రాజు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు పంపిణీ అన్నది పేద ప్రజలకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో కామన నాగేశ్వరావు,జడ్పీటిసి.కాండ్రేగుల నరసింహారావు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహారాజు,మేడిద జాన్సన్,వక్ఫ్ చైర్మన్ కరీముల్లా పాష,మున్సిపల్ కమిషనర్ శ్యామల,ఏ.యం.సి మాజీ చైర్మన్ తిరుమాణి ఏడుకొండలు, తోట బోగయ్య కందికట్ల జాన్ అడ్వర్డ్, గొట్టుముక్కల సత్యనారాయణ రాజు ,కరీముల్లా పాష, షేక్ రబ్బానీ,రేవూరి గోగురాజు ,కొల్లి ప్రసాద్ ,అల్లూరి కృష్ణంరాజు కలిదిండి బంగారు రాజు అల్లూరి రవికుమార్ రాజు, తాళ్లపూడి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ ఉద్యోగుల నూతన కార్యవర్గం



ఏలూరు,మేజర్‌న్యూస్ : పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ ఉద్యోగుల సంఘం ఎన్నికలు జరిగాయి. స్థానిక జడ్పీ కార్యాలయములోని శనివారం ఏపీపీఆర్ఎంఈఏ యూనియన్ బిల్డింగ్ నందు జరిగిన ఎన్నికలకు ఎన్నికల అధికారి కె.ప్రసన్న పాల్గొన్నారు. ఏపీపీఆర్ఎంఈఏ జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల పరిశీలకునిగా గొన్నూరి శ్రీధర్ రాజు,ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం - పరిషత్ యూనిట్, ఏలూరు (జడ్పీ యూనిట్) కో - ఆప్షన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికలలో ఎన్నిక కావబడినవారు. అధ్యక్షులు-పొనిపిరెడ్డి శ్రీనివాస్.సహాధ్యక్షులు - కె.డేవిడ్ హనన్య,ఉపాధ్యక్షులు- కె.ఎస్.ఎన్.మళ్ళేశ్వరరావు జిల్లా కౌన్సిల్ మెంబర్స్ -ఎం. అన్నపూర్ణ జి. విజయ,ఎన్. రామకృష్ణ వర్మ సదరు సమావేశం నకు ఏఓఎస్ పివివి ప్రకాష్,కె.నరసింహమూర్తి, ఎన్ కనకదుర్గా కుమారి, ఇతర సంఘ సభ్యులు హాజరయ్యారు. సమావేశ అనంతరము నూతన ఆఫీస్ బేరర్స్ లను పూలమాలలతో అభినందనలు తెలియజేశారు.

# పాఠశాల భూములు కాపాడండి

**- మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య**



**నూజివీడు, మేజర్‌న్యూస్ :** చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఎస్ఆర్ఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన భూమిని పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య కోరారు. శనివారం సాయంత్రం పాఠశాల ప్రధానోపాధ్యాయిని హేమలతతో భూముల ఆక్రమణకు సంబంధించి మాట్లాడారు. సంబంధిత రికార్డులను పరిశీలించాలని కోరారు. పాఠశాల ప్రాంగణాన్ని రక్షించాల్సిన బాధ్యత హెడ్ మాస్టారు పై ఉందని గుర్తు చేశారు. పాఠశాలకు చెందిన భూమి ఆక్రమణకు గురైందని చెప్పారు.ఈ విషయంపై ప్రధానోపాధ్యాయురాలు హేమలత మాట్లాడుతూ ఈ పాఠశాల భూ విస్తీర్ణానికి సంబంధించిన రికార్డులు పాఠశాలలో లేవని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ పాఠశాలకు 5 ఎకరాల భూమి ఉందన్న విషయం తనకు తెలుసు అన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం వద్ద అన్ని ప్లాన్లు ఉంటాయన్న విషయాన్ని రామకోటయ్య గుర్తు చేశారు. పాఠశాల భూమి ఆక్రమణ విషయంపై మీకు అందజేసిన లేక పై వివరణ ఇవ్వాలని లేకుంటే సమాచార హక్కు చట్టం ద్వారా లేఖ ఇస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు.

## పల్స్ పోలియో విజయవంతం చెయ్యాలి

**- డిఈఓ ఆర్.వెంకట రమణ పిలుపు**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక బి.ఆర్. అంబేద్కర్ సెంటరు వద్ద శనివారం పల్స్ పోలియో ప్రచార ర్యాలీని జెండా ఊపి జిల్లా విద్యాశాఖ అధికారి ప్రారంభించారు. ఈ ర్యాలీ బి.ఆర్. అంబేద్కర్ సెంటరు నుండి ప్రకాశం చౌక్ మీదుగా తహాశీల్దారు కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీ ఆదివారం చేపట్టనున్న పల్స్ పోలియో వ్యాక్సిన్ 5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కల మందును తప్పక వేయించాలన్నారు. జిల్లాలో 1,315 బూత్‌లు, 5వేల 260 మంది అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. దూర ప్రాంతాలకు వెళ్ళినవారు, ఏ కారణం చేతనైన చుక్కలు ఆ రోజు వేయించక పోయినా 4,5 తేదీలలో వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వస్తారని తప్పక చుక్కలు వేయించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. వెంకట రమణ కోరారు. కార్యక్రమంలో జిల్లా అదనపు డిఎంహెచ్ఓ డా.బాను నాయక్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి దేవసుధా లక్ష్మి, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటరు యస్. కీర్తి కిరణ్, ఐసిడియస్ అధికారి బి.సుజతా రాణి, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనరు చెరుకువాడ రంగ సాయి, వైద్యాధికారులు, పల్స్ పోలియో టాస్క్ ఫోర్స్ అధికారులు, వైద్య సిబ్బంది, స్వాతి నర్సింగ్ కాలేజ్ విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఖర్చుల నివేదికలు సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**భీమవరం,మేజర్‌న్యూస్:** శనివారం స్థానిక ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియం నందు ఎఫ్ఎస్‌టి (ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్), విఎస్‌టి (వీడియో సర్వే లైన్స్ టీం), వివిటి (వీడియో వ్యూయింగ్ టీమ్), ఎస్ఎస్‌టి (స్టాటిక్ సర్వే లైన్స్‌టీం) టీంలకు శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ తరగతులలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, అడిషనల్ ఎస్పీలు భీమారావు, ఈటీవీ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఒక్కో పార్లమెంటు నియోజకవర్గానికి పోటీ చేస్తున్న అభ్యర్థి 95 లక్షల రూపాయలకు వరకు ఖర్చు చేయుటకు అనుమతి ఉందని, అలాగే శాసనసభ నియోజకవర్గానికి పోటీ చేసే అభ్యర్థి 40 లక్షల రూపాయల వరకు ఖర్చు చేయుటకు అనుమతి ఉందన్నారు. అంతకుమించి ఖర్చు చేస్తే ఆయా అభ్యర్థులు అర్హత కోల్పోతారన్నారు. జిల్లాలో సుమారు 16,70,000 మంది ఓటర్లు ఉన్నారు. 1,461 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అజిత వేజెండ్ల మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లా సరిహద్దులో ఐదు చెక్ పోస్ట్ లను,14 సర్వే లైన్స్ టీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి, జిల్లా అదనపు ఎస్పి వి.భీమారావు,సెబ్ ఎయస్పి ఏ.టి.వి.రవికుమార్, ఆర్డీవోలు కె.శ్రీనివాసులు రాజు,యం.అచ్యుత అంబరీష్, కె.చెన్నయ్య, డిఎస్పీలు డి.యస్.ఆర్.వి.యస్. యన్.మూర్తి, వి.నారాయణ స్వామి రెడ్డి, జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి కెసిహెచ్. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి బాధితులకు పోష్టికాహారం

**మానవతా ఆధ్వర్యంలో ప్రతినెలా పంపిణీ**



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:**మానవతా పాలకొల్లు మండల శాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవి బాధితులకు పౌష్టికాహారం ను ప్రతి నెల క్రమం తప్పకుండా పంపిణీ పంపిణీ చేయడం అభినందనీయమని పాలకొల్లు పట్టణ కొత్తపేట అర్బన్ ఆరోగ్య కేంద్ర వైద్యురాలు జి.హెన్నా తెలిపారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మానవతా పాలకొల్లు మండల శాఖ అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మానవతా సభ్యుడు బొక్కా రమాకాంత్ తన కుమారుడు శ్రీరామ్ సుమంత్ పుట్టినరోజు సందర్భంగా హెచ్ఐవి బాధిత 30 మంది పిల్లలకు పౌష్టికాహార ప్యాకెట్లను అందజేశారు.హెచ్ఐవి బాధిత పిల్లలు ఆరోగ్యంగా మెలిగేందుకు దాతల సహకారంతో పౌష్టికాహారం అందజేసే మంచి కార్యక్రమంలో మా కుటుంబం భాగస్వామ్యం కావడం సంతృప్తిగా ఉందన్నారు. ప్రతి నెల పౌష్టికాహారం అందజేస్తున్నామంటే దాతలు సహకారం మరువలేనిదని మండల శాఖ అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా దాత రమాకాంత్ ను మానవ తరుపున సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానవతా కార్యదర్శి పేరిచర్ల ప్రతాప్ రాజు, సభ్యులు ధనాని సూర్య ప్రకాష్, బొక్క గంగాధర్, విన్నకోట వెంకటరమణ, తమ్మినీడి మురళీకృష్ణ, పిల్లల సంరక్షకురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో ర్యాలీ



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ :** కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం ర్యాలీగా నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా బయ్యనగూడెం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ వి.సత్య నారాయణ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరూ రేపు ఆదివారం నాడు తప్పకుండా పోలియో డ్రాప్స్ వేయించుకోవాలని తెలిపారు. పిహెచ్సి పరిధిలో 10 సచివాలయాల గ్రామల్లో మొత్తం 23 పల్స్ పోలియో బూత్లను ఏర్పాటు చేయడమైనది. ఆయా గ్రామాల్లోని ఏర్పాటు చేసిన బూతులలో ఆరోగ్య సిబ్బందిచే పోలియో డ్రాప్స్ వేసే కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రతి కుటుంబంలోని ఐదు సంవత్సరాల లోపు పిల్లలు వేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్ సుబ్రహ్మణ్యం, పీహెచ్ఎన్ మేరీ గోల్డ్, సూపర్వైజర్లు చాన్ బాషా, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు

# మహాప్రస్థానంలో మౌలిక సదుపాయాలు

**ప్రభుత్వ విప్ ముదునూరి**



**నరసాపురం,మేజర్‌న్యూస్:**పట్టణంలోప్రతి పేదవాడికి ఈ మహాప్రస్థానం అందుబాటులో ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పట్టణంలోని 14 వ వార్డు బరియల్ గ్రౌండ్ వద్ద రూ: 2.91 కోట్లతో నిర్మించిన మహాప్రస్థానం నూతన విశ్రాంతి భవనం, అస్థికల భద్ర పరచు, వాచ్మెన్ గదులను శనివారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో బరియల్ గ్రౌండ్ కు వచ్చిన వారికి కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడేవారని అన్నారు. నర్సాపురం పట్టణంలో గోదావరి నది ఒడ్డున ఉన్న స్మశాన వాటికను పురపాలక సంఘం, సీఎం స్పెషల్ ఫండ్ రూ:2.91 కోట్లు నిధులతో అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. బర్నల్ చేసే షెడ్డు, వచ్చిన వారికి విశ్రాంతి భవనము, అస్తికలు దాచి ఉంచేందుకు స్పెషల్ రూమ్స్, స్థానాలు గదులు, టాయిలెట్స్, చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం ఇక్కడ అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. పాత పద్ధతిలో కట్టెలతో బర్నల్ చేసే వారికి ఆ విధంగా, బయోగ్యాస్ ద్వారా బర్నల్ చేసి విధానము కూడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ మహాప్రస్థానం (స్మశానవాటిక) రేపటి నుండి అందుబాటులోకి వస్తుందన్నారు. బర్నల్ గ్రౌండ్ అభివృద్ధి చేయడానికి కొంతమంది దాతలు ముందుకు రావడం జరిగిందన్నారు. బర్నల్ గ్రౌండ్ పూర్తిగా ప్రభుత్వ నిధులు తోటే నిర్మించడం జరుగుతుందని ఆయన చెప్పడం జరిగింది అన్నారు. మహాప్రస్థానం ట్రస్ట్ సంబంధించిన కస్తూరి శ్రీనివాస్, కనకళ్ళ సుబ్బారావు ,అద్దంకి ఏసు, రూ%శీ%కానీ హరికృష్ణ, ఏడిది కోట సత్యనారాయణ, మహాప్రస్థానం ట్రస్టు వారి ద్వారా బర్నల్ గ్రౌండ్ కార్యకలాపాలు జరుగుతాయని అన్నారు. కొంతమంది పేదలు బర్నలు చేసే పరిస్థితి లేని వారు ఉంటారన్నారు.అలాంటి వారికి ట్రస్ట్ పూర్తి బాధ్యతలు తీసుకుని వారికి సహకరించాలని కోరారు.

ఈ మహాప్రస్థానంలో శివుని విగ్రహం నిర్మించడం జరుగుతుందని ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు ఏడిది కోట సత్యనారాయణ,(వై కె ఎస్) కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు షేక్ బుల్ మస్తాన్, కౌన్సిలర్లు బర్రి జయరాజు, కె .కృష్ణవేణి, కస్తూరి ఇందిరా, జిల్లెల్ల దిలీప్ వంగా శ్రీకాంత్ (కన్న) కె.సత్యవాణి, సోమరాజు భరత్,ద్వారాగంగాప్రకాష్, పతివాడ మార్కండేయులు, మల్లాడి బుజ్జి, మోకారాజు, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి విస్తృత సమావేశం

**ఎన్నికల్లో కన్వీనర్లు కష్టపడి పని చేయాలి: గుడాల గోపి**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పట్టణంలో గల 31వార్డ్ ఇన్చార్జులు , టౌన్ సచివాలయ కన్వీనర్లు బూత్ ప్రెసిడెంట్ , 3 కోర్ కమిటీ సభ్యులు విస్తృత సమావేశం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు జరిగింది, ఈ సందర్భంగా పాలకొల్లు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు మాట్లాడుతూ పార్టీకి వెన్నుముక లాంటి కన్వీనర్ల వ్యవస్థ బాగా కష్టపడి పని చేస్తే గెలుపు సాధ్యమన్నారు, ఏ వార్డులో ఎవరు ఉన్నది కూలం కుసంగా తెలిసిన వారు మీరేనని అన్నారు, పట్టణ అధ్యక్షులు చందక సత్తిబాబు మాట్లాడుతూ ఓటర్లను గుర్తించడం వేరే ప్రదేశంలో ఉన్న వారిని తీసుకువచ్చే సామర్థ్యం కలిగి ఉంటారని అన్నారు, కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల తాతాజీ నాయకులు పాల్గొన్నారు.

## నరసాపురంలో వైయస్సార్ క్రాంతి పదం మహిళలు మానవహారం



**నరసాపురం,మేజర్‌న్యూస్:** ఆది వారం జరగబోయే పల్సపోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రజానీ కమంతా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరుతూ వైయస్సార్ క్రాంతి పదం ఆధ్వర్యంలో శనివారం సెంటర్లో మానవహారం నిర్వహించారు. తొలుత మండల సమాఖ్య లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన వారంతా ఓటు హక్కు వినియోగించుకునే లాగా మండల సమైక్య సభ్యులు, కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతుల ప్రకృతి వ్యవసాయం పై దృష్టి సారించేలా అవగాహన సదస్సు నిర్వహించాలన్నారు. ఈ సమావేశానికి ఏపిఎం పిప్పల్ల పద్మ అధ్యక్షత వహించారు. అనంతరం గ్రామ సమాఖ్య కార్యాలయం దగ్గర నుండి మహిళలు ర్యాలీగా వెళ్లి సెంటర్లో మానవ హారం నిర్వహించారు. ఓటు ఓటు హక్కు వినియోగం, పల్స్ పోలియోగురించి వివరిస్తూనినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పీహెచ్సీ డాక్టర్లు, ఏఎన్ఎంలు వివో ఏలు,సిఏ లు , గ్రామ సంఘాల అధ్యక్షులుతదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌కు రాజకీయ పరిణితి లేదు

**యడ్ల తాతాజీ,మాజీ డిసిఎంఎస్ చైర్మన్**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** మాజీ డిసిఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ తన వ్యక్తిగత కార్యాలయం నందు శుక్రవారం పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల తాడేపల్లిగూడెంలో జరిగిన టిడిపి, జనసేన జెండా సభ కు ప్రజలు లేక వెలవెలడిందన్నారు, జనసేన బహిరంగ సభకు వచ్చే జనం రెండు పార్టీలు కూటమికి ప్రజలు హాజరు కాకపోవడం పొత్తు ఎంత బలంగా ఉందో అర్థమైందని అన్నారు,

పవన్ కళ్యాణ్ మాట్లాడే విధానం వీధి రౌడీలా ఉందని సభా మర్యాద పాటించకపోవడం,వేరే వారిని ఉద్దేశించి మాట్లాడేటప్పుడు కనీస భాష వాడుకొకపోవడం దురదృష్టం అన్నారు, తన పార్టీని తక్కువ చేసుకుంటూ మాట్లాడడం జనసేన అభిమానుల్లో కలవరం మొదలైంది, స్థానిక ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు వేదికపై ఊగిపోతూ రైతులు కోసం ఎనలేని నటనతో మాట్లాడారని మాట్లాడే నైతిక హక్కు ఆయనకు లేదన్నారు,

తెలుగుదేశం హయాంలో రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇస్తానని చెప్పి రెండు పర్యాయాలు మాత్రమే ఇచ్చారని రుణమాఫీ చేస్తానని చేయలేదని, ఇటువంటి విషయాలు ఎమ్మెల్యే గుర్తు ఎరగాలని అన్నారు, బిజెపి పార్టీని పదేపదే పవన్ కళ్యాణ్ కూటమిలో చేరాలని అభ్యర్థించిన బిజెపి వీరికి దూరంగానే ఉన్నారని, కాపు సామాజిక వర్గం పవన్ మాటలకు విసిగిపోయి ఉన్నారని తాతాజీ ఎద్దేవా చేశారు, ఈ కార్యక్రమంలో కనకదుర్గ దేవస్థానం చైర్మన్ కావలి శ్రీనివాస్, మన్యం జగ్గమ్మ సత్రం చైర్మన్ నంబూరి గంగా పవన్, ఉనికిల శ్రీనివాస్, పెచ్చెట్టికృష్ణాజీ, పాలపర్తి కృపనాథ్, జోగి వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు కొరగింజల శ్రీనివాసరావు, రేలంగి శ్రీనివాసరావు, పిల్లా శ్రీనివాస్, చెన్ను విజయ్, గంటా నరేష్ బాబు, సోడాగిరి రమేష్ బాబు, చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడే పల్స్ పోలియో..ఏర్పాట్లు పూర్తి



**పాలకోడేరు, మేజర్ న్యూస్:** సమాజాన్ని పోలియో రహిత దేశంగా తీర్చి దిద్దేందుకు అన్ని వర్గాలూ ముందుకు రావాలని పాలకోడేరు పిహెచ్‌సి వైద్యాధికారి సిహెచ్ రంగం నాయుడు తెలిపారు. మండలంలో చిన్నారులకు పల్స్ పోలియో వాక్సిన్ కార్యక్రమం ఆదివారం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ మేరకు మండల కేంద్రమైన పాలకోడేరులో వైద్య సిబ్బంది, సూపర్వైజర్లు అవగా హనా ర్యాలీ నిర్వహించారు.డాక్టర్ రంగామనాయుడు మాట్లాడుతూ పాలకోడేరు పి హెచ్ సి పరిధిలో 0-5 సంవత్సరం లోపు చిన్నారులు3299 మంది వుండగా వారికి పోలియో చుక్కలు వేసేలా అయా గ్రామాల్లో పాటశాల లు, అంగన్వాడీ కేంద్రాలు, సచివాలయాల లు, కమ్యూనిటీ హోళ్లు, వద్ద 32 బూత్ లు ఏర్పాటు చేశామన్నారు. పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు ఆయా గ్రామాల్లో 150 మంది వైద్య సిబ్బందిని నియమించామని అన్నారు. పల్స్ పోలియో బూత్ ల వద్ద ఆదివారం ఉదయం 7గంటల నుంచి, సాయంత్రం 6 గంటల వరకూ సిబ్బంది అందుబాటులో వుంటారని పేర్కొన్నారు.అర్హులైన పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.అవగాహనా ర్యాలీ లో డాక్టర్ స్వర్ణ నిరంజని, డాక్టర్ లీలా లక్ష్మి, సీహెచ్ఓ సత్యనారాయణ, కుమారి, డ్వాక్రా ఏ పిఎం భారతి సిసి మాధవి సిసి శారదా రవికుమార్ 14 గ్రామాసంఘల ఓబీలు తదితరులు పాల్గొన్నారు.